ఈనాడు
తూర్పుగోదావరి
శుక్రవారం 23 ఫిబ్రవరి 2018 16 పేజీలు

# యాప్‌తో ఆన్‌లైన్‌లో కళాశాలల వివరాలు

## జేఎన్‌టీయూకే వీసీ కుమార్

**భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే:** అందరి సహకారంతో వర్సిటీని అభివృద్ధి చేశామని జేఎన్టీయూ ఉప కులపతి వీఎస్ఎస్ కుమార్ తెలిపారు. వర్సిటీ సమావేశ మందిరంలో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లుగా ఎంసెట్‌ను విజయవంతంగా నిర్వహించామని, ఈసారి కూడా ఆ బాధ్యతలను ప్రభుత్వం వర్సిటీకి అప్పగించినందుకు గర్వకారణంగా ఉందన్నారు. పోలీసు రిక్రూట్‌మెంట్, విద్యోన్నతి పథకం అర్హత పరీక్ష వంటివి నిర్వహించామని గుర్తుచేశారు. అధ్యాపకుల కొరతను అధిగమించేందుకు మ్యూసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను జేఎన్టీయూకే, అనుబంధ కళాశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) యాప్‌ను రూపొందించి అనుబంధ కళాశాలల అధ్యాపకుల వివరాలను, పాన్, ఆధార్ ఆధారంగా పొందుపరుస్తున్నామన్నారు. దీనివల్ల వారి వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. వర్సిటీలోని అన్ని విభాగాల్లో సీసీ కెమెరాలు అమర్చామన్నారు. సమావేశంలో రెక్టార్ కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, రాష్ట్ర ఎంసెట్ కోఆర్డినేటర్ సీహెచ్. సాయిబాబా ఇతర డైరెక్టర్లు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.